క్లుప్తంగా

పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో విద్యార్థినులు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాష్టర్ విఠల్, పలువురు టీచర్లు సామ్యా, సుచిత్ర, లక్ష్మి, పుష్పలత, రమేశ్, శంషాద్ బేగం, రాజయ్య, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సునీత, అర్పియ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. సోషల్ స్కూల్ అసిస్టెంట్ ప్రసాద్‌రెడ్డి ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేందర్‌గౌడ్, మాధవారెడ్డి, సోమశేఖర్, శ్రీనివాస్, మధు, తులసీరాం, దుర్గారాములు, సుహాసిని, సంజీదాబేదం, స్వర్ణ, లలిత పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం మండల కమిటీ ఎన్నిక

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో శనివారం నర్సాపూర్ నియోజవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షుడు కుమ్మరి శంకరయ్య, ప్రచార కార్యదర్శి గంగయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు గణేశ్ ఆధ్వర్యంలో మండల కుమ్మరి సంఘం కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా యాదగిరి, గౌరవ అధ్యక్షుడిగా నాగయ్య, గౌరవ ఉపాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి అనిల్, సమాచార కార్యదర్శి రామకిష్టయ్య, సభ్యులు శివయ్య, వీరేశం, చెన్నయ్య, యాదయ్య తదితరులు ఎన్నికయ్యారు.

అక్రమ మట్టి తవ్వకాలు

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. మండలంలోని పిల్లుట్ల గ్రామ పరిధిలోని 222 సర్వే నంబర్‌లో జేసీబీలు ఏర్పాటు చేసి తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్ల ద్వారా ఓ ఫాంహౌజ్‌లో రోడ్లు వేసేందుకు మట్టిని తరలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాస్‌చారి వివరణ కోరగా.. మట్టి తవ్వకాలు మా దృష్టికి రాలేదని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హనుమాన్ చాలీసా రథయాత్ర



దొంతిలో పూజలు చేస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో శనివారం తీరుమల తిరుపతి దేవస్థానం, హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం రథయాత్ర శనివారం మండలంలో నిర్వహించారు. దుర్గ ప్రసాద్‌స్వామి వారి ఆధ్వర్యంలో దొంతి వేణుగోపాల స్వామి, చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఆంజనేయ శర్మ, దేవాదత్త శర్మ, అంజి పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురికావొద్దు



అవగాహన కల్పిస్తున్న సంతోషిమాత

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఓటరు తన విలువైన ఓటును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సక్రమంగా వినియోగించుకోవాలని చిలప్‌చెడ్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషి మాత అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రం చిలప్‌చెడ్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఓటు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె తల్లులు, మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ప్రశాంతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

రామాయంపేట(మెదక్): నార్సింగి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి యాదగిరి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని, కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీ అమలు కాలేదని మండిపడ్డారు. దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం కోసం నార్సింగి మండలానికి వస్తున్నారని తెలిపారు. వినోద్ కుమార్, బాచి స్వామి, శంకర్ నాయక్, కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీసీలంటే బీఆర్ఎస్‌కు చిన్నచూపు

- ఓటమి భయంతోనే ప్రచారం అడ్డగింత
- ఉమ్మడి జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ రాజమణి



ప్రచారాన్ని నిలిపివేయాలని నాయకులకు సూచిస్తున్న ఎంసీసీ అధికారి

వెల్దుర్తి(తూప్రాన్): బీసీలంటే అధికార బీఆర్ఎస్‌కు చిన్నచూపని,ఓటమి భయంతోనే ప్రచారాన్ని అడ్డుకుంటున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ రాజమణి అన్నారు. తన భర్త, నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్ పక్షాన మండలంలోని మానెపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ఎంసీసీ(మండల్ కోడ్ కండక్ట్) అధికారి అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించరాదంటూ అడ్డుకోవడానికి ప్రయత్నించారు. వాహనాలు, మైక్‌లు వాడకుండా ఇంటింటి ప్రచారం నిర్వహించుకుంటున్నామని అధికార బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నా.. కేవలం బీజేపీ ప్రచారాన్ని ఎలా అడ్డుకుంటారని బీజేపీ నాయకులు అధికారిని ప్రశ్నించారు. నిబంధనలకు అనుగుణంగానే తాము ప్రచారం చేసుకుంటున్నామని, ఈ విషయంలో ఏవైనా అనుమానాలుంటే పై అధికారులను అడిగి తెలుసుకోవాలని సంబంధిత అధికారితో చెప్పి బీజేపీ నాయకులు పక్క గ్రామం మంగళపర్తిలో ప్రచారానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాజమణి మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీసీ అభ్యర్థి మురళీయాదవ్‌కు రోజురోజుకూ ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు అధికారుల అండతో అడ్డుకోవడానికి ప్రయత్నించడం మంచి పద్ధతి కాదన్నారు. రాజకీయంగా గెలుపోటములు సహజమని, ఓడిపోతామనే భయంతో తమ ప్రచారాన్ని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమంటూ ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా.. నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు నర్సింలు, జిల్లా నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

- అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు
- ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు



మెదక్: పట్టణ శివారులో వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

మెదక్: ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన పలువురిపై కేసులు నమోదు చేసి, 105 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 94414 01084 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో శనివారం ఎన్నికల కోడ్‌లో నేపథ్యంలో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ జయపాల్‌రెడ్డి వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్‌లో భాగంగా ఎవ్వరైనా ఎలాంటి పత్రాలు లేకుండా రూ. 50 వేలు కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే.. వాటికి సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుల్ విజయ్, కృష్ణ, లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం

పాపన్నపేట(మెదక్): మండలంలోని గాంధారిపల్లి, కొత్తపల్లి, నాగ్సాన్‌పల్లి, పొడిచన్‌పల్లి, విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమ్మతులు జరుగుతున్నందున వాటి పరిధిలో గల ఆయా గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 3 వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

ఎల్ఈడీ స్క్రీన్‌లతో బీజేపీ ప్రచారం

చేగుంట(తూప్రాన్): ఎల్ఈడీ స్క్రీన్‌లతో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లోని కూడళ్ల వద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసిన వాహనంతో ప్రచారం చేస్తున్నారు. దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రెండున్నర ఏళ్ల కాలంలో దుబ్బాక అభివృద్ధి గ్రామ పంచాయతీ నిధులు, ముంపు బాధితుల పరిహారం అసెంబ్లీలో మాట్లాడిన తదితర అంశాలు ఎల్ఈడీలో చూపుతూ ప్రచారం చేస్తున్నారు.

బీసీ పక్షపాతి బీజేపీ



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): బీజేపీ బీసీల పక్షాన నిలుస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు శ్రీరాంరెడ్డి, నాగరాజు, పిల్లుట్ల సర్పంచ్ రవి అన్నారు. శనివారం శివ్వంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఏ పార్టీలు కేటాయించని ఎక్కువ సీట్లను బీజేపీ ఇచ్చిందన్నారు. ఏకంగా ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందన్నారు. నర్సాపూర్ బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ సాదుల్లా, సుదర్శన్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా

కౌల్దారం(నర్సాపూర్): మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ రాంరెడ్డి శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. అంతకు ముందు రాంరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో తమ గ్రామానికి నిధులు అనుకున్న స్థాయిలో రాకపోవడం, ప్రజల నుంచి తనకు తీవ్రమైన వ్యతిరేకత ఎదురైందన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానన్నారు.

బీఆర్ఎస్‌నే గెలిపించండి



రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న ఎంపీపీ సబిత



చిన్నశంకరంపేట(మెదక్): మిర్జాపల్లి తండాలో ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ మాధవిరాజు కోరారు. శనివారం మండలంలోని మిర్జాపల్లితండా, మిర్జాపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మి, పడాల రమాదేవి, బందెల జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని కసాన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సర్పంచ్ అశోక్, నాయకులు రాజిరెడ్డి, నారాయణరెడ్డి, మహమూద్, ఎంపీటీసీ హోలియా నాయక్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని వల్లూరులో శనివారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సబిత మాట్లాడుతూ.. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు



చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న సూపర్‌వైజర్

అల్లాదుర్గం(మెదక్): తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సంఘటన శనివారం అల్లాదుర్గం మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దశంకరంపేటలో స్కూల్ బ్యాగ్‌లతో ఇద్దరు చిన్నారులు బస్సు ఎక్కారు. వారి వెంట పెద్దలు ఎవరూ లేకపోవడం గుర్తించిన కండక్టర్ బస్సులో నుంచి దించే ప్రయత్నం చేశాడు. బస్సులోనే ఉన్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చిన్నారులను చేరదీసి అల్లాదుర్గం ఐసీడీఎస్ కార్యాలయానికి తరలించారు. వారిని వివరాలు అడగగా ఊరి పేరు రేగోడ్ అని చెప్పారు. ఈ విషయాన్ని సాక్షికి సమాచారం ఇచ్చారు. సాక్షి విలేకరి ద్వారా పిల్లల ఫొటోలను రేగోడ్ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేయించారు. స్థానికులు గుర్తించి ఆ పిల్లల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వీరు అల్లాదుర్గం కార్యాలయానికి చేరుకోవడంతో సూపర్‌వైజర్ పుష్పలత చిన్నారులను అప్పగించారు. ఈ పిల్లలు ఇద్దరు వేర్వేరు కుటుంబాలకు చెందిన వారని తెలిసింది.

అభివృద్ధిని చూసి ఓటేయండి



నర్సాపూర్ రూరల్: పూజలు చేస్తున్న సునీతారెడ్డి, మదన్ రెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న శశిధర్‌రెడ్డి

నర్సాపూర్ రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కోరారు. శనివారం తుజాల్‌పూర్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీరాములు, బాబ్యానాయక్, నర్సింగ్ రావు, శేఖర్, పంబల భిక్షపతి, కుమ్మరి నరేష్, సత్యం గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, కరుణాకర్, కవిత, వెంకటేష్ గౌడ్, సేనాధిపతి, రవి, కల్లూరి ఆంజనేయులు, యాదయ్య పాల్గొన్నారు.

నర్సాపూర్: కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, బీఆర్ఎస్ వైపే అందరి చూపు ఉందని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. శనివారం ఆమె సమక్షంలో పలువురు ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు ఆధ్వర్యంలో శనివారం ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్.సంతోష్, రైతుబంధు అధ్యక్షుడు సురేవగౌడ్, వైస్ఎంపీపీ లక్ష్మీరమవ్వ, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, పున్నయ్య, శంకరయ్య, విఠల్, మాజీ సర్పంచ్ రాములు తదితరులున్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలోని చీకోడ్ గ్రామంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వక్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేర్, తిరుపతిరెడ్డి, బాబాగౌడ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ గడ్డ.. కేసీఆర్ అడ్డా

తూప్రాన్: తూప్రాన్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాణి, సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో గజ్వేల్ గడ్డ.. కేసీఆర్ అడ్డ అని కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, వెంకటేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా వార్డుల్లో చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు శనివారం ముమ్మరంగా ప్రచారం చేశారు. సికింద్లాపూర్, మగ్దుంపూర్, గంగాయిపల్లి, చండీ, రెడ్యా, బోజ్యా తండాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహ్మారెడ్డి, నాయకులు కృష్ణారావు, మాదవరెడ్డి, హన్మంతరెడ్డి, విరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



వెల్దుర్తి(తూప్రాన్): మంగళపర్తిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



టేక్మాల్(మెదక్): గొల్లగూడెంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

టేక్మాల్(మెదక్): మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో గడప గడపకి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ , నాయకులు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సేవాలాల్, కోఆప్షన్ సభ్యులు షేక్ మహజర్, మాజీ సర్పంచ్ పాపయ్య, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మండలంలోని మంగళపర్తి, యశ్వంతరావ్‌పేట, మన్నెవారి జలాల్‌పూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాలు పంచుతూ చేతి గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ , మల్లేశం, నర్సింహరెడ్డి, మైసయ్య, పోతిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి రోహిత్‌ను గెలిపించండి

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌ను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్‌రెడ్డి కోరారు. శనివారం శాలిపేట, రామాయపల్లి, చెన్నాయిపల్లి, వెంకట్రావుపల్లి, మడూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీమాన్‌రెడ్డి, నరేందర్, రాజిరెడ్డి, రంగారావు, పోతరాజ్ జానార్దన్, సాయిలు, రామ చంద్రం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేదని నిలదీత



బీఆర్ఎస్ నేతలను ప్రశ్నిస్తున్న తండావాసులు

అల్లాదుర్గం(మెదక్): సమస్యలు పరిష్కరించలేదంటూ ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నిలదీసిన సంఘటన మండలంలోని గొల్లకుంట తండాలో శనివారం జరిగింది. గొల్లకుంట తండాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తండాలో మురికి కాల్వలు సక్రమంగా లేవని, మంచినీటి సమస్య ఉన్నా.. ఇప్పటివరకు ఎందుకు పట్టించుకోలేదని గిరిజనులు ప్రచారానికి వచ్చిన నాయకులను ప్రశ్నించారు. ఎన్నికలప్పుడే తాము గుర్తుకొస్తామని.. సమస్యలు మాత్రం తీర్చరని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో దక్షిణ మధ్య రైల్వే బోర్డు నెంబర్ కాశీనాథ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింలు ఇతర నాయకులు ప్రచారం నిర్వహించకుండానే వెనక్కి తిరిగి వెళ్లిపోయారు.

దళితుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

నర్సాపూర్: దళితుల సమస్యల పరిష్కారాలను అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని హోళియ దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దాసరి యాదగిరి కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఇంకా పలు డిమాండ్లను మేనిఫెస్టోలో చేర్చాలని ఆయన కోరారు.

సంక్షిప్త వార్తలు

◆ **వరి పంట కోతప్రయోగం**



నిజాంపేట(మెదక్): మండలంలోని నందగోకుల్ గ్రామంలో శనివారం మెదక్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కృష్ణయ్య వరి పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని నందగోకుల్ గ్రామంలో కొమ్మిడి లక్ష్మి వ్యవసాయ క్షేత్రంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంట కోతం ప్రయోగంలో రైతులకు ఎకరాకు 28 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఉప గణాంక అధికారి వెంకటేశం, మండల ప్రణాళిక గణాంక అధికారి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

◆ **ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి**


చేగుంట(తూప్రాన్): ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కర్నాల్‌పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుర్రరాజు పెద్దమ్మ పోచవ్వ ఇటీవల మృతి చెందగా శనివారం మూడు రోజులు నిర్వహించే క్రమంలో స్నానాలకు చెరువుకు వెళ్లారు. స్నానం చేస్తున్న కుర్రరాజు(30) ప్రమాదవశాత్తు నీటిలో పడడం గమనించిన బంధువులు అతన్ని కాపాడే ప్రయత్నం చేసేలోపు పూర్తిగా నీటిలోకి మునిగి మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అందించగా గ్రామానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీశ్ తెలిపారు. మృతుడు రాజుకు భార్య కృష్ణవేణి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

◆ **వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం**



విజయ్‌కుమార్

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి గ్రామంలో యువకుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. శనివారం ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మేదరి విజయ్‌కుమార్ గత నెల 31న మనోహరాబాద్‌లోని ఓ కంపెనీలో ఇంటర్వ్యూ ఉందని ఇంట్లో చెప్పి, తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్నేహితులు, చుట్టాల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. యువకుడి సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో విజయ్‌కుమార్ తండ్రి పెంటయ్య శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



అనీల్

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటకు చెందిన పిట్టల అనీల్ ఇంట్లో చెప్పకుండా అక్టోబర్ 10 వెళ్లిపోయాడు. బంధువుల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో అనీల్ తమ్ముడు గిద్యా పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీశ్ తెలిపారు.

◆ **ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య**

కౌల్దారం(నర్సాపూర్): అనారోగ్యంతో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని సంగాయిపేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన మంగలి మైసమ్మ(40) అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. ఆమె భర్త అప్పులు చేసి ఆస్పత్రి లో చికిత్స చేయించాడు. దీంతో ఆర్థిక సమస్యలు ధికమవడంతో కుటుంబానికిభారం కావొద్దని ఆమె శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

◆ **ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు**

నిజాంపేట(మెదక్): ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. చల్మెడ గ్రామానికి చెందిన రాగుల తిరుమలయ్య, కాకి మహేశ్ ఒకే బైక్‌పై నిజాంపేట నుంచి చల్మెడ గ్రామానికి మలుపు తిరుగుతున్న సమయంలో మరో బైక్‌పై వస్తున్న కల్వకుంట గ్రామానికి చెందిన వ్యక్తి ఢీ కొనడంతో చల్మెడ గ్రామానికి చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

◆ **నర్సాపూర్‌కు తరలిన నాయకులు**

శివ్వంపేట్(నర్సాపూర్): నర్సాపూర్‌లో తలపెట్టిన మైనార్టీ సమ్మేళనానికి మండలం నుంచి మైనార్టీ శ్రేణులు శనివారం తరలివెళ్లారు. మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల కోఆప్షన్ మెంబర్ లాయక్, శేఖ్ అలీ, ఖదీర్, షబ్బీర్ వెళ్లారు.

◆ **విశ్వరూప మహాసభకు తరలిరావాలి**

మెదక్ కలెక్టరేట్: విశ్వరూప మహాసభకు జిల్లాల నుంచి లక్షలాదిగా మాదిగలు, ఉపకులాల ప్రజలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. 11న మందకృష్ణ మాదిగ అధ్యక్షతన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. మహాసభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్‌రాజ్, సామ్రాజ్ అజయ్, జుంబాల శంకర్, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు వల్లపాటి మాధవి, అన్నసారం యాదగిరి, భిక్షపతి పాల్గొన్నారు.

◆ **నగదు స్వాధీనం**

పాపన్నపేట(మెదక్): మండలంలోని దారిదేవుని శివాలయం వద్ద శనివారం ఓ వ్యక్తి నుంచి లెక్కలు, రసీదులు లేని రూ.1,60,000 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.

◆ **బీఆర్ఎస్‌లో చేరికలు**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్ గ్రామానికి చెందిన పలువురు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.